STU

# STUAP

రాష్ట్రోపాధ్యాయ సంఘం, ఆంధ్రప్రదేశ్

The State Teachers' Union, Andhra Pradesh

H.No. : 14-13-11, S.T.U. Bhavan, Kutumba Rao Street, Hanuman Peta, Vijayawada - 3, Ph : 0866 - 2578959

# పదోన్నతి వేతన స్థిరీకరణపై వివరణ ( FR22B లేక FR22a(i) )

**కూర్పు: డి.దేవరత్నం - 9949407437 & షేక్ మహమ్మద్ రఫీ - 9290794844**

**గౌరవనీయులైన మండల విద్యాశాఖాధికారులు / జడ్.పి.స్కూలు ప్రధానోపాధ్యాయులు ముఖ్యంగా పదోన్నతి పొందిన ఉపాధాయులు ఏవిధంగా లాభదాయకమైన ఆప్షన్‌తో ఫిక్సేషన్ కొరకు ఏ ఉపాధ్యాయలు ఇవ్వాలి మరియు ఏ ఉపాధాయునికి ఆప్షన్‌తో అవసరము లేకుండా ఫిక్సేషన్ చేయాలో & బిల్ ఏవిధంగా క్రమముగా సబ్‌మిట్ చేయాలో అనేక సందేహాలు ఉంటాయి. దీనిపై కొంచెమైన అవగాహన అందరూ పొందుటకుగాను క్రింద విధంగా క్లుప్తంగా తెలియపరచుచున్నాము.**

**పదోన్నతి వేతన స్థిరీకరణ జి.ఓ.నెం:96 ఫైనాన్స్ తేది: 20-5-2011 రూలు 7(viii) ప్రకారం జరుగును**

ఎ)పదోన్నతికి ముందు ఫీడరు కేడర్ నందు 24సం॥ల స్కేలు పొందియున్నచో వీరు ఆసలు ఆప్షన్ ఇచ్చేఅవకాశం లేదు.వీరికి పదోన్నతి తేదికి ఒక ఇంక్రిమెంట్ **FR22a(i)** ప్రకారంగా వేతన స్థిరీకరణ చేయబడును. మరలా ఫీడరు కేడరు లోని రెగ్యులర్ ఇంక్రిమెంటు **FR 31(2)** ప్రకారంగా కొనసాగును. వీరికి పదోన్నతి కేడరులో 6/12/18/24/30 సం॥ముల స్కేలు పొందుటకు ఎటువంటి అర్హత లేదని గమనించాలి.

బి) పదోన్నతికి ముందు ఫీడరు కేడర్ నందు 24సం॥ల స్కేలు పొందకుంటే వీరు లాభదాయకంటే క్రింద తెలుప పడిన రెండు ఆప్షన్‌లో ఒక దానిని నిర్ణీత ఆప్షన్ ఫారము నందు నమోదు పరచి డిడిఓ గారికి సమర్పించాలి.

1) పదోన్నతి తేదికి ఆప్షన్ ఇచ్చే అవకాశము. ఆ తేదీకే రెండు ఇంక్రిమెంట్లు తో ఫిక్సేషన్ చేయబడును. వీరికి తదుపరి ఇంక్రిమెంటు 12 నెలల తర్వాతనే వస్తుంది. కావున వీరి ఇంక్రిమెంట్ నెల మారును.

2) ఫీడరు కేడరు లోని రెగ్యులర్ ఇంక్రిమెంటు తేదికి ఆప్షన్ ఇచ్చే అవకాశము. వీరికి వేతన స్థిరీకరణ రెండు పర్యాయములు ( ఇనిషియల్ ఫిక్సేషన్ మరియు రీ-ఫిక్సేషన్ ) జరుగును.

**ఇనిషియల్ ఫిక్సేషన్** : FR22a(i) ప్రకారంగా పదోన్నతి తేదికి ఒక ఇంక్రిమెంట్ మంజూరు చేస్తారు. ఎరియర్సు పదోన్నతి తేది నుండి రెగ్యులర్ ఇంక్రిమెంటు తేదికి ముందు రోజు వరకు చెల్లిస్తారు.

**రీ- ఫిక్సేషన్** : FR22B ప్రకారంగా ఆప్షన్ ఇచ్చిన రెగ్యులర్ ఇంక్రిమెంట్ తేదికి నార్మల్ ఇంక్రిమెంటుతో పాటుగా లోయరు కేడరులో ఒక ఇంక్రిమెంట్ మరియు హాయ్యర్ కేడరులో మరొక ఇంక్రిమెంటుతో పాటుగా మూడు ఇంక్రిమెంట్లుతో ఇంక్రిమెంట్ తేదికి ఫిక్సేషన్ చేయుదురు.

గమనిక: జి.ఓ.నెం.145 ఫైనాన్స్ తేది:19-5-2009 ప్రకారంగా ఉద్యోగి నిర్ణీత సమయంలో ఆప్షన్ ఇవ్వకుంటే లాభదాయకంగా ఉండే ఆప్షన్ ఎంచుకొని వేతన స్థిరీకరణ చేయవలసిన భాద్యత డి.డి.ఓ.లదే. పదోన్నతి తేదికి తర్వాత ఎంత దగ్గరలో రెగ్యులర్ ఇంక్రిమెంట్ తేది ఉంటే అంతగా లాభదాయకం.

**పదోన్నతి వారికి చెందిన జీతాల బిల్, ఫిక్సేషన్ చెందిన ఎరియర్సు బిల్‌కు జతచేయవలసిన డాక్యుమెంట్సు**

| First Bill(Salary Bill) | Second Bill (Initial Fixation) | Third Bill (Re-Fixation) |
|---|---|---|
| 1)Inner Sheet | 1)Inner Sheet | 1) Inner Sheet |
| 2)Promotion Order | 2)Initial Fixation Order | 2) Re-Fixed Order |
| 3)Original LPC | 3)Option Form | 3) Promotion Order |
| 4)Relieving Report | 4)Promotion Order | 4) Initial Fixation Copy |
| 5)Joining Report | | |
| 6)If Necessary NDC | | |

**NOTE: Only Single Fixation If getting 24 Yrs.Scale Employees**

రాష్ట్రోపాధ్యాయ సంఘం, ఆంధ్రప్రదేశ్, పల్నాడు జిల్లా శాఖ అభినందనలతో

STU

# STUAP

రాష్ట్రోపాధ్యాయ సంఘం, ఆంధ్రప్రదేశ్

The State Teachers' Union, Andhra Pradesh

H.No. : 14-13-11, S.T.U. Bhavan, Kutumba Rao Street, Hanuman Peta, Vijayawada - 3, Ph : 0866 - 2578959

## పదోన్నతి వేతన స్థిరీకరణపై వివరణ - ఆప్షన్స్ ఇచ్చుటలో - లాభ, నష్టములపై టేబుల్

కూర్పు: డి.దేవరత్నం - 9949407437 & షేక్ మహమ్మద్ రఫీ - 9290794844

| పదోన్నతి పొందిన తేది/నెల/సం॥ము | పదోన్నతి తదుపరి ఇంక్రిమెంట్‌తేది | పదోన్నతి,ఇంక్రిమెంట్ తేదికి గ్యాప్ (తేడా) | లాభదాయక ఆప్షన్ | ఎరియర్సు నష్టం | ఎరియర్సు లాభం | రిమార్కులు |
|---|---|---|---|---|---|---|
| 11-06-2023 | 01-07-2023 | ONE MONTH | DATE OF INCREMENT | 01 MONTH | 11 MONTHS | |
| 11-06-2023 | 01-08-2023 | TWO MONTHS | DATE OF INCREMENT | 02MONTH | 10 MONTHS | |
| 11-06-2023 | 01-09-2023 | THREE MONTHS | DATE OF INCREMENT | 03MONTH | 09 MONTHS | |
| 11-06-2023 | 01-10-2023 | FOUR MONTHS | DATE OF INCREMENT | 04MONTH | 08 MONTHS | |
| 11-06-2023 | 01-11-2023 | FIVE MONTHS | DATE OF INCREMENT | 05MONTH | 07 MONTHS | |
| 11-06-2023 | 01-12-2023 | SIX MONTHS | DATE OF INCREMENT | 06MONTH | 06 MONTHS | |
| 11-06-2023 | 01-01-2024 | SEVEN MONTHS | DATE OF INCREMENT | 07MONTH | 05 MONTHS | |
| 11-06-2023 | 01-02-2024 | EIGHT MONTHS | DATE OF INCREMENT | 08MONTH | 04 MONTHS | |
| 11-06-2023 | 01-03-2024 | NINE MONTHS | DATE OF INCREMENT | 09MONTH | 03 MONTHS | |
| 11-06-2023 | 01-04-2024 | TEN MONTHS | DATE OF INCREMENT | 10MONTH | 02 MONTHS | |
| 11-06-2023 | 01-05-2024 | ELEVEN MONTHS | DATE OF PROMOTION | 11MONTH | 01 MONTHS | తప్పని సరిగా పదోన్నతి తేదికి ఆప్షన్ ఇవ్వాలి |
| 11-06-2023 | 01-06-2024 | TWELVE MONTHS | DATE OF PROMOTION | 12MONTH | 00 MONTHS | |

గమనిక: పదోన్నతి తేది తదుపరి ఎంత దగ్గరలో నార్మల్ ఇంక్రిమెంట్ ఉంటే అంత లాభం. ఇంక్రిమెంట్ దూరం పెరిగే కొద్ది లాభం తగ్గుతుంది.

**రాష్ట్రోపాధ్యాయ సంఘం, ఆంధ్రప్రదేశ్, పల్నాడు జిల్లా శాఖ అభినందనలతో.........,**

Supplied by S.T.U.A.P.
P'duguralla Mandal Unit

S.T.U.A.P.
S.T.U.
రాష్ట్రోపాధ్యాయ సంఘం, ఆంధ్రప్రదేశ్
The State Teachers' Union, Andhra Pradesh
H.No. : 3 - 2 - 798, S.T.U. Bhavan, Kachiguda, Hyderabad - 500 027

# F.R. 22(B) ప్రకారం వేతన నిర్ణయం

(మస్నెం రామారావు)

ఉపాధ్యాయలోకం ఎప్పుడెప్పుడా అని ఎదురు చూసిన ప్రమోషన్లు గందరగోళంతోను, తీవ్ర నిరసనలమధ్య, హడావిడిగా తప్పులతడక సీనియారిటీ లిస్టులతో ప్రమోషన్ల ప్రక్రియ పూర్తిచేయుట జరిగింది. అతి తక్కువ కాలంలో ప్రమోషన్లు ఇవ్వగలిగిన అన్ని జిల్లాల విద్యాధికారు లందరికి అభినందనలు తెలుపవలసి వుంది.

**F.R. 22(B) అంటే :**

రెగ్యులర్ పదోన్నతి పొందినపుడు మాత్రమే F.R. 22(B) సౌకర్యం వర్తిస్తుంది. సుదీర్ఘంగా ఉపాధ్యాయలోకం పోరాటం చేసినందున ది. 1-7-2003 నుండి (2005 పి.ఆర్.సి.) అమలుపరుస్తూ G.O.(P) 241 Finance (PC-II) Department, dt. 28-9-2005 ప్రకారం F.R. 22(B) సౌకర్యం ఉపాధ్యాయులకు కల్పించబడింది. ఇదే జి.ఓ.లోని 'డి' పేరానందు "F.R. 22(B) may be given to those who have been promoted to the regular post" అని వుంది.

F.R. 22(B) రూలు ప్రకారం క్రింది పోస్టులకు స్కేలునందు ఒక నోషనల్ ఇంక్రిమెంటు మంజూరుచేసి, తదుపరి ప్రమోషను పోస్టులోని స్కేలులో 2వ నోషనల్ ఇంక్రిమెంటు మంజూరు చేసి, వేతన స్థిరీకరణ చేస్తారు. F.R. 22(B) అంటే రెండు నోషనల్ ఇంక్రిమెంట్లు వస్తాయి కాబట్టి ఉపాధ్యాయులోకం సుదీర్ఘకాలం పోరాడి F.R. 22(B) సౌకర్యం సాధించుకొంది.

**ఎవరికి వర్తించును :**

8 సం॥ల స్కేలు పొందనివారు, పొందినవారు, 16 సం॥ల స్కేలు పొందినవారు కూడా F.R. 22(B)కు అర్హులే.

**24 సం॥ల స్కేలు వారికి :**

24 సం॥ల స్కేలు పొందినవారికి ఈ F.R. 22(B) సౌకర్యం వర్తించదు. వీరికి F.R. 22(a)(i) వర్తించును. 24 సం॥ల సర్వీసువారు ప్రమోషన్ పొందితే F.R. 22(a)(i) ప్రకారం ఒక ఇంక్రిమెంటు మంజూరుచేసి, 31(2) రూలు ప్రకారం పాత ఇంక్రిమెంటు కొనసాగును.

**F.R. 22(B) స్థిరీకరణ ఎన్ని విధాలుగా చేస్తారు :**

F.R. 22(B) వేతన నిర్ణయం రెండు విధాలుగా చేస్తారు.

1. వాస్తవంగా ప్రమోషన్ పొందిన తేది.
2. క్రింది క్యాడరులోని వార్షిక ఇంక్రిమెంటు తేది.

పై రెండు సౌకర్యములలో 'బెనిఫిట్' పొందే అవకాశం వున్నదాన్ని ఎంచుకొని కొత్త పోస్టులో చేరిన నెల లోపల అప్షను Head of the Departmentకి ఇవ్వవలసి వుంటుంది. నెల లోపల అప్షను ఇవ్వకుంటే వాస్తవ ప్రమోషను తేదికి వేతన నిర్ణయం చేస్తారు. ఈ సంచికలో అప్షన్ ఫారం ఇవ్వబడినది. తొందరపడి అప్షన్ ఇవ్వకుండా, ఇదే సంచికలో ఇవ్వబడిన పలు మోడల్ ఫిక్సేషన్స్ గమనించి సరిచూసుకొని అప్షన్ ఫారం ఇవ్వాల్సి వుంటుంది. ఒకసారి అప్షన్ ఇచ్చారు అంటే మార్పబడదు.

**పాత వార్షిక ఇంక్రిమెంటు తేది మారుతుందా? :**

వాస్తవంగా ప్రమోషన్ పొందిన తేదినాడు వేతన స్థిరీకరణ F.R. 22(B) ప్రకారం జరిగినపుడు మాత్రం వార్షిక ఇంక్రిమెంటు కోసం 12 నెలలు (1 సం॥) ఆగాలి. F.R. 31(2) రూలు ఇక్కడ వర్తించదు.

అయితే క్రింది కేడర్‌లోని తదుపరి వార్షిక ఇంక్రిమెంటు తేదికి అప్షను ఇచ్చినపుడు పాత ఇంక్రిమెంటు తేది కొనసాగును. ఈ సంచికలోని Model examples పరిశీలించగలరు.

**అప్షను ఫారం ఎవరికి ఇవ్వాలి :**

పాఠశాల ప్రధానోపాధ్యాయులుగారికి లేదా మండల విద్యాశాఖాధికారిగారికి 30 రోజుల లోపల ఇవ్వాలి. సేవా పుస్తకములో ఈ అప్షను నమోదు చేయాలి.

**వేతన నిర్ణయం ఎంతకాలం లోపల జరగాలి :**

ఎ.పి. ఫైనాన్షియల్ కోడ్ రూల్ 53 ప్రకారం కార్యాలయాధిపతి "ఆరు నెలలు" లోపల వేతనం స్థిరీకరించవలసి వుంటుంది.

**నోషనల్ ఇంక్రిమెంట్లు ప్రమోషన్ పొందినపుడు కూడా ఇస్తారా :**

అప్రెంటీస్ ఉపాధ్యాయులకు ది. 1-4-2010 తరువాత రెండు నోషనల్ ఇంక్రిమెంట్లు మంజూరు చేస్తామని జి.ఓ.ఎం.ఎస్.నెం. 2 తేది 5-1-2009 ప్రభుత్వం ఉత్తర్వులు విడుదల చేసింది. ప్రస్తుతం F.R. 22(B) ప్రకారం వేతన స్థిరీకరణ జరిగి, ఆర్థిక లాభం పొందుతూ వుంటే ది. 1-4-2010 తరువాత, ఈ ఫిక్సేషన్‌కు రెండు నోషనల్ ఇంక్రిమెంట్లలో కలిపి రివైజ్ చేస్తారు.

అప్రెంటీస్ ఉపాధ్యాయులు ప్రస్తుతం రెండు నోషనల్ ఇంక్రిమెంట్లు అంశాన్ని ప్రక్కన పెట్టి F.R. 22(B) ప్రకారం రెగ్యులర్ ప్రమోషన్ వేతన నిర్ణయం జరుపుకోవటం మంచిది.

## స్కూల్ అసిస్టెంట్ నుండి హైస్కూల్ హెచ్.ఎం.గా పదోన్నతి పొందినవారికి వేతన నిర్ణయం

**1) అప్షను ఇచ్చినపుడు :**

| | | |
|---|---|---|
| 1. | హైస్కూల్ హెచ్.ఎం. పదోన్నతి పొంది విధులలో చేరిన తేది | ది. 31-1-2009 FN |
| 2. | ప్రమోషన్ తేదినాటికి పొందుతున్న వేతనం మరియు స్కేలు | 10,030-00<br>7385-17475 |
| 3. | ది. 31-1-09 నాటి మూల వేతనం | 10030-00 |
| 4. | క్రింది పోస్టు (S.Asst.)లో ఒక నోషనల్ ఇంక్రిమెంటు (7385-17475 స్కేలునందు) | 255-00<br>10,285-00 |
| 5. | ప్రమోషన్ పోస్టు (హెచ్.ఎం. పోస్టు)నందు 2వ నోషనల్ ఇంక్రిమెంటు (9285-21550) | 280-00<br>10,565-00 |
| 6. | తదుపరి ఇంక్రిమెంటు తేది = 1-1-2010 వార్షిక ఇంక్రిమెంటు | 285-00 |
| | ది. 1-1-2010న వార్షిక ఇంక్రిమెంట్ మూలవేతనం | 10850-00 |

**2) లోయర్ క్యాడర్‌లోని వార్షిక ఇంక్రిమెంటు తేదికి అప్షను ఇచ్చినపుడు :**

| | | |
|---|---|---|
| ఎ. | హైస్కూల్ హెచ్.ఎం.గా పదోన్నతి పొంది విధులలో చేరిన తేది | ది. 31-1-2009 FN |
| బి. | ప్రమోషన్ తేది నాటికి పొందుతున్న మూల వేతనం మరియు స్కేలు | 10030-00<br>7385-17475 |
| సి. | స్కూల్ అసిస్టెంట్ క్యాడరునందు వార్షిక ఇంక్రిమెంటు తేది | ది. 1-6-2008 |
| డి. | హెచ్.ఎం. ప్రమోషన్ పోస్టునందు వేతన నిర్ణయం చేయమని అప్షను ఇచ్చిన వార్షిక ఇంక్రిమెంటు తేది | ది. 1-6-2009 |
| ఇ. | ప్రమోషన్ తేది ది. 31-1-09 నాటి మూల వేతనం | 10030-00 |
| ఎఫ్. | F.R. 22(a)(i) ప్రకారం ఒక నోషనల్ ఇంక్రిమెంటు | 255-00 |

(లోయర్ క్యాడరు స్కేలు 7385-17475 నందు)
వార్షిక ఇంక్రిమెంటు తేదీకి ఆప్షను ఇచ్చినందున
F.R. 22(a)(i) ప్రకారం ప్రమోషన్ పొందినందుకు
ఒక ప్రమోషన్ ఇంక్రిమెంటు మంజూరు చేస్తారు — 10285-00

జి. డి. 1-6-2009 నాటికి ఆప్షన్ ఇచ్చిన తేదీన
F.R. 22(B) ప్రకారం 2వ నోషనల్ ఇంక్రిమెంటు — 280-00
(H.M. ప్రమోషన్ పోస్టు స్కేలు 9285-21550 స్కేలునందు)
— 10565-00

హెచ్.వాస్తవంగా డి. 1-6-2009న క్రింది క్యాడర్‌లో
మంజూరు కావలసిన వార్షిక ఇంక్రిమెంటు — 280-00

ఐ. డి. 1-6-2009 నాటి వేతన నిర్ణయం — 10,845-00
జె. తదుపరి వార్షిక ఇంక్రిమెంటు తేది డి. 1-6-2010
కె. డి. 1-6-2010 నాటి వార్షిక ఇంక్రిమెంటు — 280-00
మూల వేతనం — 1,1115-00

## ఉదా : ఎస్.జి.టి. నుండి స్కూల్ అసిస్టెంట్‌గా పదోన్నతి.

### వాస్తవంగా ప్రమోషన్ పొందిన తేది - వేతన నిర్ణయం :

1. స్కూల్ అసిస్టెంటుగా పదోన్నతి పొంది విధులలో చేరిన తేది — 31-1-2009 FN
2. ప్రమోషన్ తేదీనాటికి పొందుచున్న వేతనం మరియు స్కేలు — 7385-00 / 5750-13030
3. డి. 31-1-2009 నాటి మూల వేతనం — 7385-00
4. క్రింది పోస్టులో (సె.గ్రేడ్) ఒక నోషనల్ ఇంక్రిమెంట్ (5750-13030) — 185-00 / 7570-00
5. ప్రమోషన్ పోస్టు (స్కూల్ అసిస్టెంట్)నందు 2వ నోషనల్ ఇంక్రిమెంటు 7200-16950 స్కేలునందు — 200-00 / 7770-00
6. తదుపరి ఇంక్రిమెంటు తేది డి. 1-1-2010
7. వార్షిక ఇంక్రిమెంటు రేటు — 200-00
8. డి. 1-1-2010 నాటి ఇంక్రిమెంట్ మూలవేతనం — 7970-00

ఇంక్రిమెంటు తేదీకి ఆప్షను ఇచ్చినపుడు :

ఎ. స్కూల్ అసిస్టెంట్‌గా పదోన్నతి పొంది విధులలో చేరిన తేది — డి. 31-1-2009 FN
బి. ప్రమోషన్ తేది నాటికి పొందుతున్న మూల వేతనం మరియు స్కేలు — 7385-00 / 5750-13030
సి. సె.గ్రే. క్యాడర్‌నందు వార్షిక ఇంక్రిమెంటు తేది — 1-9-2008
డి. స్కూల్ అసిస్టెంట్ క్యాడర్‌నందు వేతన నిర్ణయం చేయమని ఆప్షన్ ఇచ్చిన వార్షిక ఇంక్రిమెంటు తేది — 1-9-2009
ఇ. డి. 31-1-09 నాటి మూల వేతనం — 7385-00
ఎఫ్. F.R.22(a) ప్రకారం ఒక నోషనల్ ఇంక్రిమెంటు లోయర్ క్యాడర్ స్కేలు 5750-13030 నందు (వార్షిక ఇంక్రిమెంటు తేదీకి ఆప్షను ఇచ్చినందున F.R.22(a)(i) ప్రకారం, ఒక ప్రమోషన్ ఇంక్రిమెంటు ముందుగానే మంజూరు చేస్తారు) — 185-00 / 7570-00
జి. డి. 1-9-09న ఆప్షను ఇచ్చిన తేదీన F.R.22(B) ప్రకారం 2వ నోషనల్ ఇంక్రిమెంటు (స్కూల్ అసిస్టెంట్ పోస్టు స్కేలు 7200-16925 నందు) — 200-00 / 7770-00
హెచ్.వాస్తవంగా డి. 1-9-2009న క్రింది క్యాడర్‌లో రావలసిన వార్షిక ఇంక్రిమెంటు — 200-00
ఐ. డి. 1-9-2009 నాటి వేతన నిర్ణయం — 7970-00
జె. తదుపరి వార్షిక ఇంక్రిమెంటు తేది డి. 1-9-2010 — 200-00
కె. డి. 1-9-2010 నాటికి మూల వేతనం వార్షిక ఇంక్రిమెంటుతో — 8170-00

నోట్ : ఇంక్రిమెంటు తేది ఆప్షన్ ఇచ్చిన లాభం వుంది. అయినా మరోసారి పరిశీలించుకొని ఆప్షన్ ఇవ్వవలెను.

## సె.గ్రే క్యాడరులో 24 సం॥ స్కేలు పొందిన తదుపరి స్కూల్ అసిస్టెంటుగా పదోన్నతి పొందినవారి వేతన నిర్ణయం

(F.R. 22(a)(I) రూలు ప్రకారం )

ఎ) స్కూల్ అసిస్టెంటుగా పదోన్నతి పొంది విధులలో చేరిన తేది — డి. 1-2-2009 FN
బి) ప్రమోషన్ తేది నాటికి పొందుచున్న వేతనం మరియు స్కేలు — 13,390-00 / 9285-21550
సి) స్కూల్ అసిస్టెంట్ ప్రమోషన్ క్యాడరునందు వేతన నిర్ణయం - ఒక ఇంక్రిమెంటు F.R. 22(a)(I) రూలు ప్రకారం — 13,390-00 + 360-00 = 13750-00
డి) పాత వార్షిక ఇంక్రిమెంటు తేది డి. 1-4-08
ఇ) ప్రస్తుత వార్షిక ఇంక్రిమెంటు తేది డి. 1-4-09 కొనసాగును — Read with F.R.31(2) Rule
ఎఫ్) డి. 1-4-09 నాటి మూలవేతనం వార్షిక ఇంక్రిమెంటు మంజూరుతో — 13750-00 + 425-00 = 14,175-00

### మరో ఉదాహరణ : F.R.22(B) 1-2-09న పదోన్నతి. వేతనము 7970 (5750-13030): ఇంక్రిమెంట్ జూన్.

| మొదటి పద్ధతి | | రెండవ పద్ధతి | |
|---|---|---|---|
| వాస్తవంగా పదోన్నతి పొందిన తేదన స్థిరీకరణ | | క్రింది పోస్టులోని ఇంక్రిమెంటు తేదినాడు వేతన స్థిరీకరణ | |
| 1-2-09న ఎస్‌జిటిలో మూలవేతనము | 7970 | 1-2-09న ఎస్‌జిటిలో మూల వేతనము | 7970 |
| FR 22(B) నోషనల్ ఇంక్రిమెంట్‌తో | 8170 | 1-2-09న ఎస్ఏ పోస్టులో FR 22a(1) ప్రకారం వేతన స్థిరీకరణ | 8170 |
| నూతన పోస్టు స్కేలులో తదుపరి స్టేజి | 8385 | 1-6-09న ఎస్‌జిటి పోస్టులో వేతనము | 7970 |
| 12 నెలల తదుపరి | | 1-6-09న వార్షిక ఇంక్రిమెంట్ | 8170 |
| 1-2-10న వార్షిక ఇంక్రిమెంట్ | 8600 | 1-6-09 22(B) నోషనల్ ఇంక్రిమెంట్ | 8385 |
| | | 1-6-09 ఎస్ఏ పోస్టులో తదుపరి స్టేజి | 8600 |
| | | 1-6-10 వార్షిక ఇంక్రిమెంటుతో | 8815 |

పై పట్టికద్వారా మొదటి పద్ధతిలో రు. 8600/-లను డి. 1-2-10 నుండి పొందుచుండగా, రెండవ పద్ధతిలో అదే వేతనాన్ని డి. 1-6-09 నుండే పొందుతారు. కాబట్టి లోయరపోస్టులో ఇంక్రిమెంటు తేదీ నాటికి ఆప్షన్ ఇవ్వడం ప్రయోజనం.

A.V. PD II, Z.P.H. 9885966676

— x —

పన్నెం రామారావు B.Sc., M.A., B.Ed.
CHIEF EDITOR, ఉపాధ్యాయ వాణి
D. No: 14-13-11,

*Supplied by S.T.U.A.P.*
*Piduguralla Mandal Unit*

(K. SYAM KUMAR) President
Piduguralla Mandal Unit

# ప్రమోషన్ - వేతన స్థిరీకరణ

(సి. రమేష్)

ఇటీవల వేలాదిమంది ఎస్.జి.టి.లు స్కూల్ అసిస్టెంట్లు అయ్యారు. అదే విధంగా స్కూల్ అసిస్టెంట్లు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుల య్యారు. ప్రమోషన్ అనగానే అందరికి సంతోషమే. పెరిగిన హోదా, పెరగనున్న వేతనం ఉపాధ్యాయుల్లో క్రొత్త ఉత్సాహాన్ని నింపుతాయి. ఈ ప్రమోషన్ల వెనుక ఉపాధ్యాయ సంఘాల అవిరళమైన కృషి ఎంతో వుంది.

**వేతన స్థిరీకరణ చేసుకోవడం ఎలా?**

ప్రమోషన్ పోస్టులో చేరిన 1 నెల లోపల ఎఫ్.ఆర్.22బి ప్రకారం తమ ఆప్షన్ ఇచ్చుకొని సర్వీసు పుస్తకంలో నమోదు చేయించాలి. (ఈ వ్యాసం చివరలో ఆప్షన్ ఫారం ముద్రించబడినది.)

ఆప్షన్ ఇచ్చిన 6 నెలలలోపల డ్రాయింగ్ అధికారి సదరు ఉద్యోగి వేతన స్థిరీకరణ చేసి ట్రెజరీకి పంపుకోవాలి.

**(A.P. Financial Code Rule : 53)**

G.O.(P) No. 241 F&P తేది 28-9-2005 ప్రకారం క్రింది కేడర్‌లో 24 సం॥ల స్కేలు తీసుకొనని వారికి ఎఫ్.ఆర్. 22(బి) ప్రకారం, 24 సం॥ల స్కేలు తీసుకొన్న వారికి ఎఫ్.ఆర్. 22ఎ(i) ప్రకారం వేతన స్థిరీకరణ జరుగుతుంది.

**ముందుగా ప్రస్తుతం ఆర్డినరీ/8 సం॥ల/16 సం॥ల స్కేలు తీసుకొంటూ ప్రమోషన్ పొందినవారి వేతన స్థిరీకరణ పరిశీలిద్దాం:**

ఎఫ్.ఆర్. 22(బి) ప్రకారం వేతన స్థిరీకరణ రెండు రకాల (ఏది లాభ కరం అయితే ఆ పద్ధతి) జరుపుకోవచ్చును.

ఉదాహరణకు 1-10-2008 నాటికి రూ. 6505 వేతనం తీసుకొంటున్న ఒక ఎస్.జి.టి., 12-2-2009 నాడు స్కూల్ అసిస్టెంట్ ప్రమోషన్ పోస్టులో చేరాడనుకొందాము. అతని వేతనం క్రింది విధంగా స్థిరీకరించబడుతుంది.

1-10-2008 రూ. 6505

12-2-2009 రూ. 6505

+ 170 నోషనల్ ఇంక్రిమెంటు

6675

తదుపరి స్టేజ రూ. 6845/-

కాని స్కూల్ అసిస్టెంట్ పోస్టు స్కేలు రూ. 7200తో ప్రారంభమవు తుంది. అందుచేత 12-2-2009 నాటికి రూ. 7200/- తదుపరి ఇంక్రిమెంటు 1 సం॥ తరువాతనే. (1-2-2010).

**క్రింది పోస్టులోని తన ఇంక్రిమెంటు తేదీకి ఆప్షన్ ఇచ్చుకోవడం:**

ఉదాహరణకు 1-7-2008 నాటికి రూ. 8385/- వేతనం తీసుకొం టున్న ఎస్.జి.టి. 12-2-2009 నాటికి ప్రమోషన్ తీసుకొన్నాడని అనుకొం దాము. అతని వేతన స్థిరీకరణ పరిశీలిద్దాము.

1-7-2008 రూ. 8385 (రూ. 5750 - 13030)

క్రింది కేడర్‌లో తీసుకొంటున్న వేతనానికి ఒక ఇంక్రిమెంటు కలిపి ప్రమోషన్ పోస్టులో వేతనం స్థిరీకరిస్తారు. అంటే చేరిన తేదీ నాడు FR 22a(i) ప్రకారం స్థిరీకరించబడుతుందన్న మాట. అంటే 12-2-2009 - రూ. 8600 (7200 - 16925). తిరిగి క్రింది కేడర్‌లో ఇంక్రిమెంటు తేదీ నాటికి ఎఫ్.ఆర్. 22(బి) ప్రకారం వేతన పునఃస్థిరీకరణ జరుగుతుంది.

1-7-2009 - 8385

+ 215 నోషనల్ ఇంక్రిమెంటు

+ 215 వార్షిక ఇంక్రిమెంటు

రూ. 8815

తదుపరి స్టేజ రూ. 9050 వద్ద స్థిరీకరింపబడుతుంది. తదుపరి ఇంక్రిమెంటు 1-7-2010 నాటికే.

**ఇక క్రింది కేడరులో 24 సం॥ల స్కేలు తీసుకొని, ప్రమోషన్ పోస్టులో చేరినవారి వేతన స్థిరీకరణ :**

ఎస్.జి.టి. 24 సం॥ల సర్వీసు పూర్తిచేసుకొని, ప్రమోషన్ పోస్టులో చేరిన ఉపాధ్యాయునకు F.R. 22a(i) ప్రకారం ఒకే ఒక ఇంక్రిమెంటు లభిస్తుంది. F.R. 31(2) ప్రకారం తన పాత ఇంక్రిమెంటు తేది ప్రస్తుత పోస్టులో కూడా కొనసాగుతుంది.

| | |
|---|---|
| 01-7-2008 | రూ. 11440/- (9285 - 21550) |
| 12-2-2009 | రూ. 11755/- ( " ) |
| 01-7-2009 | రూ. 12070/- ( " ) |

**ముఖ్యమైన విషయాలు - క్లుప్తంగా :**

1. ఎఫ్.ఆర్. 22(బి) ప్రకారం వేతన స్థిరీకరణ జరిగాక, 1 సం॥ తరువాతనే వార్షిక ఇంక్రిమెంటు మంజూరవుతుంది.
2. సాధారణంగా ఒకసారి ఇచ్చుకొన్న ఆప్షన్ మార్చుకోవడానికి వీలుండదు.
3. ప్రమోషన్ తీసికొన్న 1 నెల లోపల ఆప్షన్ ఇచ్చుకోకపోతే ప్రమోషన్ తీసికొన్న తేది నాటికే ఆప్షన్ ఇచ్చుకొన్నట్లు భావించి వేతనం స్థిరీకరిస్తారు.
4. పై అన్ని నిబంధనలు స్కూల్ అసిస్టెంట్ నుండి హెచ్.ఎం.లుగా ప్రమోషన్‌పై వెళ్ళినవారికి కూడా వర్తిస్తాయి.

**వాణి హితవరులు**



శ్రీ సి. దశరథుడు
రాష్ట్ర కౌన్సిలర్
సత్యవేడు, చిత్తూరు జిల్లా



శ్రీ భవనం వెంకటరెడ్డి
జిల్లా ఉపాధ్యక్షులు
మాచవరం



శ్రీ కె. శ్యామకుమార్
అధ్యక్షులు
పిడుగురాళ్ళ శాఖ



శ్రీ పి. మల్లారెడ్డి
ప్రధాన కార్యదర్శి
పిడుగురాళ్ళ శాఖ



శ్రీ బి.ఎస్.ఎన్. రాజు, హెచ్.ఎం.
జడ్.పి.హెచ్.ఎస్., కోలమూరు (GO)
జిల్లా ఆర్థిక కార్యదర్శి, ప.గో. జిల్లా



శ్రీ అనంతుల శ్రీనివాస
మురంపల్లి
నల్గొండ జిల్లా

# పదోన్నతి పొందినపుడు వేతన స్థిరీకరణ ఎలా చేయాలి?

శ్రీ డి. చంద్రశేఖర్
సెల్ : 9441748405

జనవరి, ఫిబ్రవరి నెలల్లో వేలాదిమంది ఉపాధ్యాయులు అష్టకష్టాలు అనుభవించి పదోన్నతి పొంది నూతన పోస్టుల్లో ప్రవేశించారు. నూతన పోస్టుల్లో వారి వేతనాన్ని ఏవిధంగా స్థిరీకరించుకోవాలో చూద్దాం.

- నూతన వేతనస్కేళ్ళు ది. 1-7-2003 నుండి అమలులోకి వచ్చి, ప్రభుత్వ ఉత్తర్వులు నెం. 241, ది. 28-9-05 ద్వారా 8 లేక 16 సం|| స్కేళ్ళు పొందుతూ పదోన్నతిపొందిన వారికి కూడా FR 22B ప్రకారం వేతన స్థిరీకరణకు అవకాశం కల్పించారు.

గతంలోని 1993, 1998 వేతన స్కేళ్ళలో 8 సం||ల స్కేలు పొందకుండా పదోన్నతిపొందిన వారికి మాత్రమే 22బి సౌకర్యం కల్పించి, 8 లేక 16 సం స్కేళ్ళు పొందిన తరువాత పదోన్నతి పొందిన వారికి మాత్రం FR 22a(1) read with 31(2) ప్రకారం వేతన నిర్ణయం చేసేవారు.

- FR 22 (B) నిబంధన 8 సం|| స్కేలులోవుంటే, 8/16 సం|| స్కేళ్ళు తీసుకుని పదోన్నతి పొందిన వారికే వర్తిస్తుంది. ప్రస్తుత పి.ఆర్.సి. నందు 24 సం||లకు ప్రత్యేక స్కేలు ఇచ్చినందున, 24 సం|| స్కేలు పొందుతూ పదోన్నతి పొందిన వారికి FR 22a(I) read with 31(2) మాత్రమే వర్తిస్తుంది.

- FR 22 (B) మేరకు - "క్రింది పోస్టులోని మూలవేతనమునకు ఒక నోషనల్ ఇంక్రిమెంటు కలిపి, సదరు వేతనం ఆధారంగా ప్రమోషన్ పోస్టు యొక్క స్కేలునందలి తదుపరి స్టేజ్ వద్ద స్థిరీకరణ జరపాలి."

- ఈ నిబంధన ప్రకారం పదోన్నతి పొందిన సందర్భంలో వేతన స్థిరీకరణ రెండు విధాలుగా చేసుకొనవచ్చును.

- 1. వాస్తవంగా పదోన్నతి పోస్టులో చేరిన తేదీ నాటికి లేదా (2) లోయర్ పోస్టు తదుపరి ఇంక్రిమెంట్ తేదీనాడుగాని వేతన స్థిరీకరణ చేయవచ్చును.

- FR 22(B) మేరకు వేతన స్థిరీకరణ జరిగిన తరువాత 12 నెలల తదుపరి మాత్రమే ఇంక్రిమెంటు లభిస్తుంది.

- లోయర్ పోస్టులో తదుపరి ఇంక్రిమెంట్ తేదీన వేతన స్థిరీకరణ చేయించుకొనుటకు తప్పనిసరిగా పదోన్నతిపొందిన 1 నెలలోపు లిఖితపూర్వకంగా ఆప్షన్ ఇవ్వవలసివుంటుంది.

- 24 సం. స్కేలు పొందుతూ పదోన్నతి పొందిన వారికి FR 22a(1) ప్రకారం పదోన్నతి పొందిన తేదీన వేతన స్థిరీకరణచేసి FR 31 (2) ప్రకారం వారి కింది పోస్టులో ఇంక్రిమెంటు తేదీనాడు వేతన పునఃస్థిరీకరణ చేస్తారు. అనగా వారి ఇంక్రిమెంటు తేదీ మారదు.

- FR 22 (B) ప్రకారం రెండు విధాలుగా వేతన స్థిరీకరణ చేసుకుని ఏది లాభంగా వుంటే దానిని ఎంచుకోవాలి.

ఒక ఉదా: పరిశీలిద్దాం. 1-2-09న పదోన్నతి.. వేతనము 7970 (5750-13030): ఇంక్రిమెంట్ జూన్.

| మొదటి పద్ధతి | | రెండవ పద్ధతి | |
|---|---|---|---|
| వాస్తవంగా పదోన్నతి పొందిన తేదీన స్థిరీకరణ | | క్రింది పోస్టులోని ఇంక్రిమెంటు తేదీనాడు వేతన స్థిరీకరణ | |
| 1-2-09న ఎస్‌జిటిలో మూలవేతనము | 7970 | 1-2-09న ఎస్‌జిటిలో మూల వేతనము | 7970 |
| FR 22(B) నోషనల్ ఇంక్రిమెంట్‌తో | 8170 | 1-2-09న ఎస్ఎ పోస్టులో FR 22a(1) ప్రకారం వేతన స్థిరీకరణ | 8170 |
| నూతన పోస్టు స్కేలులో తదుపరి స్టేజి | 8385 | 1-6-09న ఎస్‌జిటి పోస్టులో వేతనము | 7970 |
| 12 నెలల తదుపరి | | 1-6-09న వార్షిక ఇంక్రిమెంట్ | 8170 |
| 1-2-10న వార్షిక ఇంక్రిమెంట్ | 8600 | 1-6-09 22(B) నోషనల్ ఇంక్రిమెంట్ | 8385 |
| | | 1-6-09 ఎస్ఎ పోస్టులో తదుపరి స్టేజి | 8600 |
| | | 1-6-10 వార్షిక ఇంక్రిమెంటుతో | 8815 |

పై పట్టికద్వారా మొదటి పద్ధతిలో రు. 8600/-లను ది. 1-2-10 నుండి పొందుచుండగా, రెండవ పద్ధతిలో అదే వేతనాన్ని ది. 1-6-09 నుండే పొందుతారు కాబట్టి లోయర్‌పోస్టులో ఇంక్రిమెంటు తేదీ నాడే ఆప్షన్ ఇవ్వడం ప్రయోజనం.

- 16 సం||ల స్కేలు పొంది, తదుపరి పదోన్నతి పొందినవారు కూడా పై విధముగా పట్టిక వేసుకుని పోల్చుకుని ఆప్షన ఇవ్వవలెను.

ఉదా 2 : 9285-21550 వేతన స్కేలులోని ఉపాధ్యాయుడు 1-9-09 నాటికి రూ. 15,975 వేతనం కలిగి, ది. 31-1-09న పదోన్నతి పొందినపుడు:

| ప్రమోషన్ తేదీకి ఆప్షన్ ఇస్తే | | క్రింది పోస్టులో ఇంక్రిమెంట్ తేదీకి ఆప్షన్ ఇస్తే | |
|---|---|---|---|
| 1-9-08 | 15,975 | 1-9-08 | 15,975 |
| 31-1-09 పదోన్నతి | | 1-9-09 వార్షిక | |
| నోషనల్ ఇంక్రిమెంట్ | 16,450 | ఇంక్రిమెంట్ | 16,450 |
| పైపోస్టులో తదుపరి స్టేజి | 16,925 | 22(బి) నోషనల్ ఇంక్రిమెంట్ | 16,925 |
| 1-1-10 ఇంక్రిమెంట్ | 17,475 | తదుపరి స్టేజి | 17,475 |
| 1-1-2011 ,, | 18,025 | 1-9-2010 ,, | 18,025 |

పై పట్టికలోకూడా ఇంక్రిమెంటు తేదీన ఆప్షన్ ఇవ్వడం లాభదాయకం. 31-1-09 నుండి ది. 30-8-09 వరకు FR 22a (i) ప్రకారం వేతనాన్ని స్థిరీకరిస్తారు.

- 24 సం. స్కేలు 7200-16925 స్కేలు పొందుతున్న ఉపాధ్యాయుడికి ది. 15-7-08 నాటికి 24 సం|| స్కేలును పొంది ది. 1-2-09న LFLHM పదోన్నతి పొందినపుడు జనవరి 1, 2009న వేతనం రు. 12,070.

| | | |
|---|---|---|
| 1-1-2008 వేతనం | 12070/7200-16925 | |
| ది. 15-7-2008 24 సం|| స్కేలు | 12385/9285-21550 | |
| 1-1-2009 ఇంక్రిమెంటు | 12700/ | ,, |
| 1-2-2009 ఎల్ఎఫ్ఎల్ పదోన్నతి | 13030/ | ,, FR 22a (I) |
| 1-1-2010 వార్షిక ఇంక్రిమెంట్ | 13390/ | ,,read with 31 (2) |

<u>నోట్ :</u> మాస్టర్ స్కేళ్ళునందు FR 22(B) వర్తించేవారు లోయర్ పోస్టులో ఇంక్రిమెంటు తేదీకి ఆప్షన్ ఇచ్చుకొనుట ప్రయోజనం.

(ఆప్షన్ ఫారం తదుపరి పేజీలో ఉన్నది)

## రిపబ్లిక్ దినోత్సవం

జనవరి రాగానే మదిలో
మెదలాలి స్వాతంత్ర్యోత్సాహం.
సరికొత్తగా జరపాలి మనం
ఈ రిపబ్లిక్ దినోత్సవం...
ఇది దేశాన్ని ఏలే నాయకులకు
జాతిని ముందుకు నడిపించమని జరిగే మహోత్సవం...
ప్రతి పౌరుడు తన కర్తవ్యాన్ని మరచిపోకుండా
గుర్తు చేయడానికి వస్తోంది ప్రతి ఏడూ - స్వాతంత్ర్యోత్సవం...

[illegible]
-స్వప్నశ్రీ

# F.R. 22B నిబంధన వేతన స్థిరీకరణ

నిర్వహణ : శ్రీ సి. రమేష్

ప్రభుత్వ ఉద్యోగులకు ఎక్కువగా అనుమానాలొచ్చేది తమ వేతన స్థిరీకరణ విషయంలోనే.

వేతన స్థిరీకరణకు సంబంధించి ముఖ్యంగా F.R. 22a(i), FR 22B మరియు F.R. 31(2) ఎక్కువగా ఉపయోగపడుతూ వుంటాయి.

ప్రస్తుతం అమలులో వుండే నిబంధనల ప్రకారం ప్రమోషన్ వచ్చినప్పుడు ఎక్కువ సందర్భాలలో F.R. 22 (B) తక్కువ సందర్భాలలో F.R. 22 a(i) వర్తింపచేయబడతాయి. స్పష్టంగా చెప్పాలంటే ఒక కేడర్‌లో 24 సం.ల స్కేలు తీసుకొనని వారికి ప్రమోషన్ వచ్చినప్పుడు F.R. 22 (B) మరియు 24 సం.ల స్కేలు తీసుకొన్న వారికి F.R. 22 a (i) వర్తిస్తాయి.

**అసలు F.R. 22 (B) అంటే ఏమిటి?**

ఒక పోస్టులో శాశ్వత (substantive) పదవీ నిర్వహణ (Officiating) లేదా తాత్కాలిక ప్రాతిపదిక (temporary) పోస్టు నుండి అంతకంటే ఎక్కువ ప్రాధాన్యత, బాధ్యతలకల మరొక పోస్టుకు పదోన్నతి పొందినపుడు క్రింది పోస్టులో పొందుతున్న వేతనానికి 2వ ఇంక్రిమెంటు కలిపి వచ్చిన వేతనాన్ని ప్రమోషన్ పోస్టు స్కేలులో పైదశవద్ద నిర్ణయించాలి.

ఈ నిబంధన ది. 25-12-1982 నుండి G.O.Ms.No. 239, dr. 23-8-83 ద్వారా అమలులోనికి వచ్చినది. పైతేదీ తర్వాత పదోన్నతి పొందిన వారందరికీ ఈ నిబంధన వర్తిస్తుంది.

అయితే ది. 1-8-1993 నుండి ది. 30-6-2003 మధ్య పదోన్నతి పొందిన వారికి మాత్రం వారు క్రింది కేడర్‌లో ఆటోమేటిక్ అడ్వాన్స్‌మెంట్ పథకం ప్రయోజనాలు పొందివుండరాదన్న షరతు విధించారు. (G.O.Ms.No. 358, F&P dt. 25-10-1993).

తరువాత RSP 2005 కమిషనరు సిఫారస్సు మేరకు పైషరతును సవరిస్తూ 8 మరియు 16 సం.ల స్కేలు తీసుకొన్న వారు కూడా F.R. 22B వినియోగించుకోవచ్చునని అయితే 24 సం.ల స్కేలు తీసుకొన్న వారు మాత్రం F.R. 22a(i) ప్రకారమే వేతనం స్థిరీకరించుకోవాలని ఉత్తర్వులు జారీ చేశారు. (G.O.Ms.No. 399 Fin (FRII) Dt. 18-11-2005) ఈ సవరణ ది. 1-7-2003 నాడు కాని ఆ తరువాత ప్రమోషన్ పొందిన వారికి మాత్రమే వర్తిస్తుంది.

**F.R. 22 B అంటే 2 ఇంక్రిమెంట్లు అని అర్థమా?**

కాదు. మాస్టర్ స్కేల్స్ అమలులోనికి వచ్చినప్పటినుంచి (1-7-1992) అలా లాభిస్తున్నది. అంతే. అంతకంటే 10 సం.ల నుంచి ఈ నిబంధన అమలులోవున్నదన్న విషయం మరువకూడదు.

**ఉదాహరణ :** రు. 1050-40-1450-45-1900 (RSP 1986 లో ఎస్‌జిటిల 8 సం.ల స్కేలు)లో రు. 1330 వేతనం తీసుకొంటున్న ఉపాధ్యాయునికి స్కూల్ అసిస్టెంట్‌గా ప్రమోషన్ వచ్చిందనుకొంటే అతని వేతన స్థిరీకరణ ఇలా వుంటుంది.

1330+40 = 1370

స్కూల్ అసిస్టెంట్ స్కేలు రు. 1280-50-1780-60-2440లో 1370 కంటె పైదశ రు. 1380 మాత్రమే అంటే ఈ ఉద్యోగికి 1 1/2 ఇంక్రిమెంటు కూడా లాభం రాలేదన్న విషయం గమనించండి. అందుచేత F.R. 22B అనగానే గుడ్డిగా 2 ఇంక్రిమెంట్లు అనుకోవడం అన్నివేళలా సరికాదు.

**F.R. 22B ప్రకారం వేతన స్థిరీకరణ ఎలా జరుగుతుంది?**

ప్రమోషన్ వచ్చిన ఉద్యోగి రెండురకాల వేతన స్థిరీకరణకై ఆప్షన్ కలిగి వుంటారు. అవి (ఎ) ప్రమోషన్ వచ్చిన తేదీకి F.R. 22(B) వినియోగించుకోవడం లేదా (బి) క్రింది పోస్టులో ఇంక్రిమెంటు తేది నాటికి (5) F.R. 22 (B) వినియోగించుకోవడం. అయితే ఇంక్రిమెంటు.తేదీకి ఆప్షన్ ఇచ్చినప్పుడు ప్రమోషన్ పోస్టులో చేరిన తేదీ నుండి F.R. 22 a(i) ప్రస్తుతం వున్న వేతనానికి పై దశలో స్థిరీకరిస్తారు. ఈ రెండు ఆప్షన్‌ల ప్రకారం వేతన స్థిరీకరణ జరిగినప్పుడు తదుపరి ఇంక్రిమెంటు తేదీ కోసం 12 నెలలు ఆగాల్సిందే.

**ఉదా : 1 :** ది. 1-8-2008 నుండి రు. 13660/- వేతనంతో రు. 10900-31550 స్కేలు తీసుకొంటున్న ఎస్‌జిటి ది. 14-2-2009నాడు స్కూల్ అసిస్టెంట్‌గా ప్రమోషన్ వచ్చిందనుకొందాము. ఈ ఉద్యోగికి రెండు రకాల ఆప్షన్‌లలో ఏది లాభకరమో పరిశీలిద్దాము.

**ఆప్షన్ (ఎ)**

1-8-2008 = 13660<br>
14-2-2009 = 13660<br>
+ 390<br>
14050<br>
తదుపరి స్టేజ రు. 14440<br>
కాని స్కేలు మినిమం<br>
రు. 14860 ఐనందున కనిష్టంలో<br>
స్థిరీకరించబడుతుంది.<br>
తదుపరి ఇంక్రిమెంటు<br>
12 నెలల తరువాతనే.<br>
14-2-2009 = రు. 14860<br>
1-2-2010 = రు. 15280

**ఆప్షన్ (బి)**

1-8-2008 = 13660<br>
14-2-2009 నాడు<br>
F.R. 22 a(i) ప్రకారం<br>
తదుపరి స్టేజ రు. 14050<br>
పే బిల్లులో స్కేలు<br>
మినిమం రు. 14860 డ్రా చెయ్యాలి.<br>
1-8-2009 = 13660<br>
(Notional) 390<br>
(Annual) 390<br>
14440<br>
తదుపరి స్టేజ రు. 14860/-<br>
తదుపరి ఇంక్రిమెంటు<br>
1-8-2010 రు. 15280/-

పై రెండు రకాల ఆప్షన్‌లు పరిశీలిస్తే ప్రమోషన్ తేదీ నాటికి రు. 13660 మరియు అంతకంటే తక్కువ వేతనం వున్నవారు ప్రమోషన్ తేదీకి ఆప్షన్ ఇచ్చుకోవడం లాభకరం అని తెలుస్తున్నది.

**ఉదా : 2 :** ప్రమోషన్ తేదీ నాటికి రు. 14050/- మరియు ఆపై వేతనం కలవారు :

**ఆప్షన్ (ఎ)**

(ప్రమోషన్ పోస్టులో చేరిన తేదీ నాటికి<br>
1-8-2008 రు. 14050<br>
14-2-2009 రు. 14050<br>
+ 390<br>
రు. 14440<br>
తదుపరి స్టేజ రు. 14860<br>
తదుపరి ఇంక్రిమెంటు<br>
1-2-2010 రు. 15280<br>
1-2-2011 రు. 15700

**ఆప్షన్ (బి)**

(ఇంక్రిమెంటు తేదీ నాటికి)<br>
1-8-2008 రు. 14050<br>
14-2-2009 రు. 14050<br>
(F.R. 22a(i) ప్రకారం)<br>
తదుపరి స్టేజ రు. 14440<br>
వేతన బిల్లులో మినిమం<br>
రు. 14860 డ్రా చెయ్యాలి.<br>
1-8-2009 రు. 14050<br>
+ 390<br>
+ 420<br>
రు. 14860<br>
స్టేజ రు. 15280<br>
తదుపరి ఇంక్రిమెంటు<br>
1-8-2010 రు. 15700



Scanned by CamScanner

పై ఉదాహరణ గమనిస్తే రు. 14050/- వేతనం మరియు అంతకంటే ఎక్కువ వున్నవారు ఇంక్రిమెంటు తేదీకి ఆప్షన్ ఇచ్చి స్థిరీకరించడం లాభం అని తెలుస్తుంది. కొన్నిచోట్ల డ్రాయింగ్ అధికారులు రు. 14050/- వేతనం కలవారికి ప్రమోషన్ తేదీకి రెండు ఇంక్రిమెంట్లు లాభించినందువల్లన ఇంక్రిమెంటు తేదీకి ఆప్షన్ సౌకర్యం లేదన్న వితండవాదం లేవదీస్తున్నారు. F.R. 22 (B) అంటే రెండు ఇంక్రిమెంట్లు ఇవ్వడం కాదని అసలు F.R. లో ఆ విషయమేలేదని, ప్రతి ఉద్యోగికి రెండు ఆప్షన్ తేదీలలో వేతన స్థిరీకరణ చేసికొను సౌకర్యం వుందన్న విషయం మరువరాదు. G.O.Ms.No. 145 Fin.Dt. 19-5-2009 కూడా ఉద్యోగి ఆప్షన్ ఇచ్చినా, ఇవ్వకున్నా అతనికి ఏది లాభకరమో అదే విధంగా వేతన స్థిరీకరణ చెయ్యాలని ఆదేశించింది.

**F.R. 22 (B) వల్ల సీనియర్, జూనియర్ అసమానతలు :**

ఏ వేతన స్థిరీకరణ సందర్భంలోనైనా సీనియర్, జూనియర్ అసమానతలు ఏర్పడడం సహజం. అదే విధంగా F.R. 22 (B) వేతన స్థిరీకరణ సందర్భంలోనూ సీనియర్ కంటే జూనియర్ ఎక్కువ వేతనం తీసుకొను పరిస్థితులు రావచ్చును. ఉదాహరణకు F.R. 22 (B) ప్రయోజనం పొందకుండా ప్రమోషన్ తీసుకొన్న సీనియర్, ఆ ప్రయోజనంతో ప్రమోషన్ తీసుకొన్న జూనియర్ ఖచ్చితంగా ఎక్కువ వేతనం తీసుకొంటూ వుంటాడు.

ఇటువంటి సందర్భంలో G.O.Ms.No. 182, F&P (F.W. FR-...) 7-5-1984 ప్రకారం సీనియర్ వేతనం, జూనియర్ వేతనంతో సమానం (step up) చేయవచ్చును. అయితే ఇందుకోసం క్రింది షరతులు విధించారు.

ఎ) సీనియర్, జూనియర్‌లు ఇరువురు ఒకే కేడర్‌కు చెందివుండి ప్రమోషన్ పొందిన పోస్టులు కూడా ఒకే కేడర్‌కు చెంది వుండాలి.

గమనిక : కేడర్ అనగా ఒక Unit of Appointment కు చెందిన ఒకే కేటగిరికి చెందిన ఉద్యోగులు అని అర్థం.

ఉదాహరణకు ఒక జిల్లాలో నియామకం పొందిన ఇరువురు ఎస్‌జిటిలు ఒక కేడరు వారని అర్థం. అలాగే స్కూల్ అసిస్టెంట్ సోషల్, స్కూల్ అసిస్టెంట్ (NS) మొదలగునవి వేరే వేరే కేడర్లు అని తెలుసుకోవాలి.

బి) ప్రమోషన్ పొందకుండా ముందు సీనియర్ కంటే జూనియర్ ఎక్కువ వేతనం తీసుకొంటూవుండకూడదు.

సి) వేతనం 'step up' జరిగిన తరువాత తదుపరి ఇంక్రిమెంటు కోసం సీనియర్ 12 నెలలు ఆగాల్సిందే.

డి) ఇద్దరి మధ్య ఏర్పడిన అసమానత కేవలం F.R. 22 (B) వల్ల మాత్రమే బయలుదేరి వుండాలి.

---


## ఉపాధ్యాయవాణి

### విద్యా వైజ్ఞానిక మాసపత్రిక

### చందా దారులుగా చేరండి ... చేర్పించండి

STU అధికార విద్యా వైజ్ఞానిక మాసపత్రిక **ఉపాధ్యాయవాణి** ప్రత్యేక క్యాంపెయిన్‌ను ఏప్రిల్ 2011నెలలో నిర్వహిస్తున్నాము. పత్రిక చందా దారులుగా చేరి ఈ క్యాంపెయిన్‌ను జయప్రదం చేయాలని కోరుచున్నాము.

**ఈ పత్రికలో**

1. ప్రభుత్వ ఉత్తర్వులు - వాటి వివరములు
2. వార్తలు - వ్యాసాలు, విశ్లేషణాత్మక వివరణలు
3. జాతీయ, అంతర్జాతీయ విద్యారంగంలో సంభవించు మార్పులు
4. ఉద్యమాలు - పోరాటాలు, విజయాల పరంపరలు
5. సర్వీసుపరంగా అనునిత్యం కలిగే పలు సందేహాలకు ప్రశ్నలు - సమాధానాలు.
6. సంఘ శాఖల కార్యక్రమాలు, సమావేశాల తీర్మానాలు తదితర అనేక విశేషాలతో

ప్రతినెల 16న పోస్టు ద్వారా మీకు చేరుతుంది.

సంవత్సర చందా రూ. 100/-

5 సం॥ల చందా రూ. 400/-

